తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 332 పేజీలు - 6 మంగళవారం 22 అక్టోబర్ 2024

రైతు కమిషన్‌కు నూతన సభ్యుల నియామకం.. ఉత్తర్వులు జారీ

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 21:కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రైతు కమిషన్ కు నూతన సభ్యులను నియమించింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణలో రైతు కమిషన్ చైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోదండ రెడ్డిని నియమిస్తూ గతంలో ఉత్తర్వులు ఇచ్చిన ప్రభుత్వం.. ఇప్పుడు తాజాగా సభ్యులను కూడా నియమించింది. ఏడుగురు సభ్యులతో కూడిన రైతు కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఈ రైతు కమిషన్ లో గతంలో ఆరుగురు సభ్యులు ఉండగా.. ఈ సారి ఆ సంఖ్య ఏడుకు సవరించింది. ఇందులో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, న్యాయవాది సునీల్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, కె.వి.నర్సింహారెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, మరికంటి భవాని సభ్యులుగా నియామకం అయ్యారు. వీరు రెండేళ్ల పాటు పదవిలో ఉండనున్నారు.

గ్రూప్-1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్యాయం

- సుప్రీంకోర్టు కేసును తిరస్కరించలేదు
- దీనిపై న్యాయ పోరాటం ఉధృతం చేస్తాం
- బండి, రేవంత్ ఇద్దరూ దోస్తులే
- విద్యుత్ ఛార్జీలు పెంచితే ఊరుకోం
- మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 21: గ్రూప్-1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడుతామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. జీవో 29, జీవో 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తామని, సమర్థవంతమైన న్యాయవాదితో వాదనలు వినిపిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గ్రూప్-1 అభ్యర్థుల తరపున తమ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్.. పది మంది గ్రూప్-1 అభ్యర్థులతో కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ పిటిషన్ తరపున కపిల్ సిబల్ బలమైన వాదనలు వినిపించారు. పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించలేదు. ఇవాళ పరీక్ష ఉంది కాబట్టి.. ఈ సమయంలో ఆపడం కరెక్ట్ కాదు. గ్రూప్-1 అభ్యర్థులు దాఖలు చేసిన రిట్ పిటిషన్ మీద హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు ఫలితాలను ప్రకటించొద్దని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. త్వరగా విచారణ జరిపి న్యాయం చేయాలని కూడా సుప్రీంకోర్టు చెప్పిందని కేటీఆర్ తెలిపారు.కేసీఆర్ నాయకత్వంలో జీవో 55 తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు న్యాయం జరగాలని జీవో 55 తెచ్చాం. ఓపెన్ కోటాలో కూడా రిజర్వ్‌డ్ వారికి అవకాశం కల్పించే

వివరాలు 2లో

దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిది

- ప్రజలు ప్రశాంతంగా ఉంటున్నారంటే పోలీసులే కారణం
- రాష్ట్ర అభివృద్ధిలోనూ పోలీసులదే కీలక బాధ్యత
- శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడి అవకాశాలు
- అమరులైన పోలీస్ కుటుంబాలను ఆదుకుంటాం
- మరణించిన పోలీస్ కుటుంబాలకు 2కోట్ల వరకు సాయం
- అమరపోలీసులకు నివాళి అర్పించిన సిఎం రేవంత్ రెడ్డి

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 21: శాంతి భద్రతలు, నిఘా విషయంలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విధి నిర్వహణలో అసువులుబాసి అమరులైన పోలీసులకు సీఎం నివాళు లర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ ప్రసంగిస్తూ.. అమరులైన పోలీస్ అధికారులందరికీ ప్రభుత్వం తరపున ఘన నివాళులర్పించారు. 140 కోట్ల దేశ జనాభా ప్రశాంతంగా ఉంటున్నారంటే అందుకు పోలీసులే కారణమన్నారు. రాష్ట్రం అభివృద్ధి పదంవైపు నడవాలంటే పోలీసులు కీలకమన్నారు. నిరుద్యోగుల సమస్య, శాంతి భద్రత లేని రాష్ట్రం ఉంటే పెట్టుబడులు రావని.. రాష్ట్రం అభివృద్ధికి పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. అమరులైన పోలీస్ అధికారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. అమరులైన ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ.కోటి 25 లక్షలు.. డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు రూ.కోటి 50 లక్షలు.. ఎస్పీ, ఐపీఎస్

వివరాలు 2లో

ఆర్థిక ఇబ్బందుల్లో సమర్థ పనితీరు

- ప్రపంచానికి ఆశాకిరణంగా భారత్
- 'ది ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో మోడీ

తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 21 :ప్రపంచం మొత్తం కొవిడ్, యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలతో ఇబ్బంది పడుతున్న వేళ కూడా మన దేశంలో 'భారత్ శతాబ్ది' గురించి ఆలోచిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. ఆయన 'ది ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో ప్రారంభోపన్యాసం చేశారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణంలా కనిపిస్తోందన్నారు. దేశం ప్రతి రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని అభివర్ణించారు. 'మా ప్రభుత్వం ఇప్పటికే 125 రోజులు పూర్తి చేసుకొంది. ఈ కాలంలో మా ప్రభుత్వ అనుభవాన్ని మీతో పంచుకుంటాను. పేదలకు 3 కోట్ల కొత్త పక్కా గృహాలు ఇచ్చాం. రూ.9 లక్షల కోట్ల ఇన్ఫ్రా ప్రాజెక్టులపై పని మొదలైంది. 15 వందేభారత్ రైళ్లు ప్రారంభించాం. 8 కొత్త ఎయిర్ పోర్టుల పనికి శ్రీకారం చుట్టాం. యువతకు రూ.2లక్షల కోట్ల రూపాయల ప్యాకేజీ ఇచ్చాం. రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లను బదిలీ చేశాం. 70 ఏళ్లు దాటిన వృద్ధులకు ఉచిత వైద్యానికి ఏర్పాట్లు చేశాం. 5 లక్షల ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేశాం. స్టాక్‌మార్కెట్ సూచీల్లో దాదాపు

వివరాలు 2లో

సియోల్‌లో మంత్రుల బృందం పర్యటన

- చెత్త తరలింపు..విద్యుత్ ఉత్పత్తిపై పరిశీలన
- అతిపెద్ద మాసో ప్లాంట్ పనితీరుపై అధ్యయనం

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 21 : దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసే మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్‌ను మంత్రుల బృందం సందర్శించింది. అలాగే అక్కడ చెత్త సేకరణ, మురికి నీటి నిర్వహణ తదితర పద్ధతులను కూడా పరిశీలించింది. సియోల్‌లో తెలంగాణ మంత్రులు, అధికారుల బృందం పర్యటిస్తోంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, పలువురు ఎమ్మెల్యేలు, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, జీహెచ్ఎంసీ, మూసీ రివర్‌ఫ్రంట్ అధికారులు

వివరాలు 2లో

హిందూదేవాలయాలపై దాడులు దుర్మార్గం

- నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రభుత్వం
- గవర్నర్‌ను కలిసి విన్నవించిన బిజెపి బృందం

గ్రూప్ -1 పరీక్షలకు బందోబస్తు

- విపక్ష బిఆర్ఎస్ నేతల గృహనిర్బంధం

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 21: గ్రూప్ 1 పరీక్షలు సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కానున్న నేపథ్యంలో విపక్ష బీఆర్ఎస్ నేతలను పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసం వద్ద పోలీసులు పహారా కాసారు. బంజారాహిల్స్ నందినగర్‌లోని కేటీఆర్ ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, పదుల పోలీసు వాహనాలను ఉంచారు. నందినగర్ ప్రాంతమంతా పోలీసు బలగాలతో నిండిపో యింది.గ్రూప్-1 మెయిన్స్ వాయిదా వేయాలని కోరుతున్న అభ్యర్థుల తరపున విపక్షాలు నిరసనలు చేస్తున్న విషయం తెలిసిందే. కాసేపట్లో పరీక్ష ప్రారంభం కాబోతున్న ందనా.. రాజకీయ నిరసనలు జరగి, పరీక్షలకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. కేటీఆర్ తోపాటు బీఆర్ఎస్ సీనియర్ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఇళ్ల బయట గస్తీ కాస్తున్నారు.

హైదరాబాద్‌లో విద్యుత్ అంబులెన్స్..

విద్యుత్ సేవల పునరుద్ధరణకు ప్రత్యేక వాహనాలు.. ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 21 : గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అత్యవసర విద్యుత్ సేవల పునరుద్ధరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సోమవారం ప్రారంభించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని రీతిలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిచేందుకు అంబులెన్స్ తరహాలో ప్రత్యేక వాహనాలు అందుబాటులోకి తీసుకువొచ్చినట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో విద్యుత్ సరఫరాలో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేందుకు అంబులెన్స్ తరహాలో సెంట్రల్ బ్రేక్ డౌన్ విభాగాన్ని

వివరాలు 2లో

ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి

తొలి అక్షరం/భద్రాచలం,అక్టోబర్ 21 : ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులకు, మావోయిస్టులకు ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు.ఒక జవాన్‌కు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే చత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలోని మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లాలోని కోఫ్రి అటవీ ప్రాంతంలో సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు కూంబింగ్ నిర్వహిం చుకుని తిరిగి వొస్తున్న సమయంలో మావోయిస్టులు ఎదురు పడగా ఇద్దరి మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఒక జవాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆ జవాన్‌ను రాయ్‌పూర్ తరలించారు. మృతి చెందిన మావోయిస్టు మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కాల్పుల్లో కమాండో టీమ్ , సిఆర్‌పిఎఫ్ బృందం సంయుక్తగా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. మావో యిస్టులు ఆ ప్రాంతంలో సంచరిస్తున్నారనే సమాచారంతో సుమారు 60 మంది పోలీస్ బలగాలు కూంబింగ్‌కు వెళ్ళినట్లు తెలుస్తుంది. మృతి చెందిన మావోయిస్టులను గుర్తించే పనిలో పోలీస్ అధికారులు నిమగ్నమయ్యారు.

పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్,ఎస్పి

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,అక్టోబర్21: పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ ఆర్ కేకన్,పోలీస్ సిబ్బంది తదితరులు.

ఆర్థిక ఇబ్బందుల్లో సమర్థ పనితీరు

(మొదటి పేజీ తరువాయి)

7 శాతం వృద్ధి నమోదైంది. విదేశీ మారకద్రవ్యం 700 బిలియన్ డాలర్లను దాటేసింది. నేను కేవలం 125 రోజుల్లో జరిగిందే చెబుతున్నాను. ఈ కాలంలో భారత్‌లో ప్రపంచం మూడు విషయాలు చర్చించడానికి వచ్చింది. టెలికామ్-డిజిటల్ ఫ్యూచర్‌పై అంతర్జాతీయ అసెంబ్లీ జరిగింది. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్టివల్ నిర్వహించారు. గ్లోబల్ సెమికండెక్టర్ ఎకోసిస్టమ్‌పై సదస్సు జరిగింది. ఇవి భారత్ దిశ.. ప్రపంచం ఆశను తెలియజేస్తున్నాయి. ప్రపంచ భవిష్యత్తును భారత్ నిర్ణయిస్తుంది. మా ప్రభుత్వ మూడో విడత పాలనతో రేటింగ్ ఏజెన్సీలు దేశ వృద్ధిరేటును గణనీయంగా పెంచాయి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్ వేగంగా వృద్ధి చెందుతున్న దేశమని ప్రధాని మోదీ అభివర్ణించారు. పేదల కష్టాలు తమకు బాగా తెలుసన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ఆయన సదస్సులో పాల్గొనడానికి వచ్చిన విదేశీ అతిథులను కలుసుకొన్నారు. రెండ్రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో యూకే మాజీ ప్రధాని డేవిడ్ కామరూన్, భూటాన్ ప్రధాని దాసో త్సేరింగ్ టోబ్గే, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, భారతీ ఎయిర్‌టెల్ ఛైర్మన్ సునీల్ మిత్తల్ తదితరులు పాల్గొననున్నారు.

సియోల్‌లో మంత్రుల బృందం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఈ బృందంలో ఉన్నారు. మాపో ప్లాంట్‌లో రోజుకు వెయ్యి టన్నుల వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి విద్యుదుత్పత్తి చేస్తున్నారు. వ్యర్థాల రీసైక్లింగ్‌కు వేస్ట్ టు ఎనర్జీ టెక్నాలజీని సియోల్ నగరపాలక సంస్థ వాడుతోంది. పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. మరో 10 ఏళ్లలో పూర్తిగా భూ ఉపరితలం నుంచి తొలగించి భూగర్భంలో అతిపెద్ద ప్లాంట్‌ను నిర్మించేందుకు సియోల్ నగర పాలక సంస్థ ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మాపో ప్లాంట్ పనితీరును అధ్యయనం చేసేందుకు తెలంగాణ మంత్రుల బృందం వెళ్లింది. ఈ సందర్భంగా దానకిషోర్ మాట్లాడుతూ సియోల్, హైదరాబాద్ నగర నమూనాలు ఒకేలా ఉంటాయని తెలిపారు. సియోల్‌లో సుమారు 10వేల మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి నగరంలోని నాలుగు వైపులకు తరలిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో దాదాపు 8వేల మెట్రిక్ టన్నులు సేకరించి ఒకే వైపునకు తీసుకెళ్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నగరం చుట్టూ నాలుగు ప్రదేశాలను గుర్తించినట్లు వివరించారు. నగరంలోని చెత్తను నాలుగు వైపులకు పంపించడం ద్వారా రవాణా ఖర్చులు తగ్గుతాయన్నారు. హైదరాబాద్ నగరం, తెలంగాణ ప్రజల భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మూసీ నదిని ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సియోల్‌లో చెయోంగ్ గయ్ చియోన్ నదిని ఆయన పరిశీలించారు.

దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిది

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇస్తామన్నారు. శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకు పరిహారం ఇస్తామని ప్రకటించారు.'పోలీసు సిబ్బంది పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. పోలీసులు, వారి కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలి. ఎవరి ముందో చేయి చాచే పరిస్థితి తెచ్చుకోవ ద్దని కోరుతున్నానని అన్నారు. విమర్శలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతున్నా. విధి నిర్వహణలో పోలీసులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటాం. వారి ఖర్చులు, ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయిస్తాం. నేరగాళ్లు సరికొత్త విధానాలతో ముందుకొస్తున్నారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత ద్వారా నేరాలు చేస్తున్నారని హెచ్చరించారు. తెలంగాణ పోలీసుల విధానాలను ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయి. మన ఫోరెన్సిక్ ల్యాబ్ అనేక రాష్ట్రలకు ఆదర్శంగా నిలుస్తోంది. మన సైబర్ క్రైమ్ విభాగం దేశంలోనే గొప్పదని కేంద్ర హోంశాఖ అభినందించింది. ఇవాళ డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్ వల్ల పంజాబ్ అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. మాదకద్రవ్యాల వినియోగం రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. వీటి నివారణకు రాష్ట్రంలో టీజీన్యాబ్‌ను ఏర్పాటు చేశాం. ఏఐ పరిజ్ఞానంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించేవారిని గుర్తిస్తున్నాం. నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సేవలు మరచిపోలేము. జీతం కోసం వారు పనిచేయడం లేదని అన్నారు. బాధ్యతాయుతంగా భావించి సేవలు అందిస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. తీవ్రవాదులు, మావోయిస్టు చేతుల్లో మరణించిన అధికారులను స్మరించుకోవడం అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని.. డ్రగ్స్ మహమ్మారి యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు.దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. మందిరాల మీద, మజీద్‌ల మీద దాడులు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇటీవల ముత్యాలమ్మ గుడిపై దాడి చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శాంతి భద్రతలు తమ చేతిల్లోకి తీసుకునే వారి పట్ల కఠినంగా ఉండాలని తెలిపారు. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుకోవడంలో పోలీస్ సేవలు మరచిపోలేమని కొనియాడారు. జీతం కోసం పోలీస్ సిబ్బంది పనిచేయడం లేదని.. బాధ్యతాయుతంగా భావించి పోలీసులు సేవలు అందిస్తున్నారన్నారు. క్రిమినల్స్‌తో పోలీసులు ఫ్రెండ్లీగా ఉండడం కాదని.. బాధితులతో ఫ్రెండ్లీగా ఉండాలని సూచించారు. క్రిమినల్స్ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలీస్ కుటుంబాల కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను ఈరోజు ప్రారంభిస్తున్నామన్నారు. 50 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని.. ఈరోజు పునాది వేస్తున్నామన్నారు. వచ్చే అకాడమీ నుంచి విద్యా సంస్థ ప్రారంభిస్తామని చెప్పారు. నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. 'పోలీస్ సమస్యలు ఏమున్నా నా దగ్గరికి తీసుకువస్తే నేను పరిష్కరిస్తాను' అని తెలిపారు. వీర మరణం పొందిన పోలీస్ కుటుంబాలకు ఇక నుంచి కోటి రూపాయలు నష్ట పరిహారం అందజేయనున్నట్లు ప్రకటించారు. కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్‌కు కోటి రూపాయలు, సబ్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్‌లకు కోటి 25 లక్షలు, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలకు కోటి 50 లక్షలు, ఐపీఎస్ కుటుంబాలకు 2 కోట్లు ఇస్తామని.. అలాగే శాశ్వతంగా అంగవైకల్యం పొందిన కుటుంబాలకు కూడా నష్ట పరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఇంతే కాకుండా చనిపోయిన కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది మొత్తం 214 మంది పోలీసులు అమరులు అయ్యారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక పోలీస్ అధికారి ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రవీణ్ అనే కానిస్టేబుల్ అమరుడు అయ్యారని.. వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిందని చెప్పారు. తెలంగాణ పోలీస్ శాఖ శాంతి భద్రతల విషయంలో ఎక్కడ రాజీపడడం లేదని స్పష్టం చేశారు. సైబర్ సెక్యూరిటీ వింగ్ ఏర్పాటు.. వాటికి కావాల్సిన సౌకర్యాలు అన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీస్ శాఖ ముందు వరుసలో ఉందని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు అమరులయ్యారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీసు శాఖ ముందు వరుసలో ఉందని వివరించారు.

గ్రూప్-1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

విధంగా జీవో 55 తీసుకొచ్చాం. జీవో 29పై తాము జూన్, జులై నుంచి మొత్తుకుంటున్నాం. శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడారు. ప్రెస్‌మీట్ పెట్టి ఆర్ఎస్పీ, దాసోజు శ్రవణ్ పలుమార్లు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖపు వైఖరి వల్ల గందరగోళాల మధ్య పరీక్ష నిర్వహించారని కేటీఆర్ ధ్వజమెత్తారు. 63 పోస్టులకు 30 వేల మంది పోటీ పడుతున్నారు. వారం రోజుల పాటు పరీక్షలు రాయాలి. మనసులో ఎంతో ప్రశాంతత ఉండాలి. కానీ ఈ ప్రభుత్వం వారిని హింసించింది. కోర్టులో కేసు ఉంది.. తెగేదాకా ఆగండి అంటే కూడా కనికరించలేదు. జీవో 29 రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికం కాదంటే మేం ఎక్కడ చావాలి అని అడిగారు. పరీక్షలు ఎలా రాయాలని అడిగారు. కొంచెం వాయిదా వేయండని అడిగారు. ధర్నాలు, దరఖాస్తులు పెట్టుకున్నారు. కానీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బలహీన వర్గాలను అణిచివేస్తోంది. జీవో 55కి తూట్లు పొడిచింది. తెలంగాణేతర పిల్లలకు ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరిస్తోంది. హైకోర్టులో కూడా గ్రూప్-1 అభ్యర్థుల తరపున కొట్లాడుతాం. టాప్ లాయర్‌ను తీసుకొస్తామని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిందే నిరుద్యోగులు. ఇప్పుడేమో వారిని జీవో 29 తీసుకొచ్చి మోసం చేస్తున్నారు. జీవో 46కు సంబంధించిన పిల్లల కోసం కూడా సుప్రీంకోర్టులో కొట్లాడుతాం. గ్రూప్-4లో బ్యాక్ లాగ్ పోస్టులు కానివ్వొద్దని కోరుతున్నారు. ఇకపోతే సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్‌లు రహస్య మిత్రులని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన ఆరోపణలు చేశారు. రేవంత్ కుర్చీ పోతుంటే బండి సంజయ్‌కు అంత బాధ ఎందుకని ప్రశ్నించారు. బండి సంజయ్ కామెంట్లపై స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలవి రహస్య ఒప్పందాలని.. ఖచ్చితంగా బయటకు వస్తాయని కేటీఆర్ అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి వార్షికోత్సవం జరుపుకోవాలని ఎద్దేవా చేశారు. ముత్యాలమ్మ గుడిపై దాడిని తాను ఖండిస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. తాను ట్వీట్ చేసినందుకు సైబర్ క్రైమ్ అధికారులు లేఖ పంపారని అన్నారు. రేవంత్‌రెడ్డి లాంటి దగుల్బాజీ ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేరని విమర్శించారు. ఉద్యోగాల కల్పనపై సీఎం రేవంత్ అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. మూసీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ కంటే జర్నలిస్టులే ఎక్కువ ప్రశ్నించాలని కేటీఆర్ అన్నారు. రేవంత్ ప్రభుత్వం లక్షన్నర కోట్లు మూసీలో పోద్దామంటే చూస్తూ ఊరుకుందామా? అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసంబద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం రాష్ట్ర పురోగతికి గొడ్డలి పెట్టు అని విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఫిక్స్‌డ్ చార్జీలను రూ.10నుంచి రూ.50కు పెంచాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. ఇప్పటికే కరెంటు కోతలతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. 'రేవంత్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో పరిశ్రమలు తెలంగాణ నుంచి తరలిపోతున్నాయి. విద్యుత్ చార్జీలు పెంచి రూ. 18వేల 500కోట్ల రూపాయల అదనపు భారాన్ని ప్రజలపై ప్రభుత్వం మోపనుంది. చార్జీల పెంపునకు 9ప్రతిపాదనలను కాంగ్రెస్ ప్రభుత్వం విరమమించుకోవాలి. ఇళ్లల్లో వాడుకునే కరెంట్‌కు 300యూనిట్లు దాటితే 10రూపాయలు ఉన్న ఫిక్స్‌డ్ చార్జిను 50రూపాయలు పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. పరిశ్రమల అన్నిటినీ ఒకటే కేటగిరి కిందకు తీసుకురావాలనుకోవటం దుర్మార్గం. కాంగ్రెస్ చేతకానితనంతో ఫాక్స్‌కాన్ పరిశ్రమ తెలంగాణ నుంచి తరలిపోయింది. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో విద్యుత్‌లో తెలంగాణ నంబర్ వన్‌గా ఉండేది. ఈనెల 23న ఈఆర్సీ నిర్వహిస్తోన్న పబ్లిక్ హియరింగ్‌కు బీఆర్ఎస్ బృందం హాజరవుతోందని అన్నారు.

హిందూదేవాలయాలపై దాడులు దుర్మార్గం

- నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రభుత్వం
- గవర్నర్‌ను కలిసి విన్నవించిన బిజెపి బృందం



తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 21 : హిందూ దేవాలయాల మీద కొంతమంది దాడి చేస్తున్నారని.. దీనిపై ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు ఉపేక్షించడం సరికాదన్నారు. సోమవారం ఉదయం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసిన బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు.. ముత్యాలమ్మ గుడిపై జరిగిన దాడి ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం నేతలు రాజ్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. ముత్యాలమ్మ గుడి మీద దాడి చేస్తే నిందితుడిని పిచ్చోడని ముద్ర వేసి వదిలేసే ప్రయత్నం చేశారని ఈటల మండిపడ్డారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా కొంతమంది చేస్తున్నారన్నారు.శాంతియుతంగా ర్యాలీ తీస్తుంటే పోలీసులు దుర్మార్గంగా లాఠీ ఛార్జ్ చేసి అరెస్టులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రదాడులకు నగరంలో ఎంతో మంది బలయ్యారన్నారు. మళ్లీ అలాంటి దాడులకే దుర్మార్గులు కుట్ర చేస్తున్నారని.. నిందితులను కఠినంగా శిక్షించాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి సూచించాలని గవర్నర్‌ను కోరామన్నారు. పోలీసులే మఫ్టీలో రెచ్చగొట్టి ర్యాలీలో దాడులు, లాఠీఛార్జ్ జరిగేలా చేశారని ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. హిందూ దేవాలయాల మీద దాడి జరిగితే సీఎం రేవంత్ ఇంత వరకు ఖండించలేదని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాం నిరంకుశ పాలన రాష్ట్రంలో కొనసాగుతోందన్నారు. హిందూ దేవాలయాల మీద దాడి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిందితుల మీద ప్రభుత్వం కేసు పెట్టకుండా ఏం చేస్తోందని ప్రశ్నించారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం బీజేపీ బృందం డీజీపీ ఆఫీసుకు బయలుదేరింది. గవర్నర్ కార్యాలయం నుంచి డీజీపీ ఆఫీస్‌కు ఒకే కారులో ఎంపీలు రఘునందన్ రావు, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర రెడ్డి, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు వెళ్లారు. ఈ సందర్భంగా నేతలున్న కారును ఎంపీ రఘునందన్ రావు స్వయంగా నడిపారు. కాసేపటికే డీజీపీ కార్యాలయానికి చేరుకున్న తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీల బృందం.. డీజీపీ జితేందర్‌ను కలిశారు. ముత్యాలమ్మ గుడి ఇష్యూ, హిందూ సంఘాల లాఠీఛార్జ్ అక్రమ కేసులపై ఫిర్యాదు చేశారు. బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.

మూసీపై పూటకో మాట మాట్లాడుతున్న సీఎం రేవంత్

- మరోమారు విమర్శలు గుప్పించిన హరీశ్ రావు

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 21 : మూసీపై పూటకో మాట మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌంటర్ ఇచ్చారు. పలు సందర్భాల్లో.. పలు వేదికల్లో మూసీపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను హరీశ్‌రావు గుర్తు చేశారు. మూసీ పరివాహక అభివృద్ధి కోసం ఐదేండ్లలో రూ. లక్షా 50 వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జులై 20వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సెప్టెంబర్ 6న సీఎం చేతుల మీదుగా విడుదల చేసిన 'తెలంగాణ గ్రోత్ స్టోరీ ద రోడ్ టు వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ' విజన్ డాక్యుమెంట్‌లోనూ.. రూ. లక్షా 50వేల కోట్లు అంటే సుమారు 18 బిలియన్ల డాలర్లతో ఐదేండ్లలో మూసీ రివర్ ఫ్రంట్ రీడెవలప్‌మెంట్ కొరకు ఖర్చు చేస్తున్నట్లుగా పేర్కొన్నారని హరీశ్‌రావు గుర్తు చేశారు. మొన్న ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ రూ. లక్షా 50 వేల కోట్లు ఎవరన్నారంటూ రేవంత్ ఆవేశంతో ఊగిపోయారు. పూటకో తీరుగా మాట్లాడుతున్న మిమ్మల్ని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుంది. బిడ్డ పుట్టక ముందే కుల్ల కుట్టినట్లు డీపీఆర్ లేకుండా రూ. లక్షా 50వేల కోట్లు ఖర్చవుతాయని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లుతుంది. మూసీ రిజువినేషన్ అండ్ రివర్ ఫ్రంట్ పేరుతో ప్రజాధనం లూఠీ చేయాలనే మీ కుట్రలను బట్టబయలు చేస్తాం. మీ నిరంకుశ విధానాలను అడుగడుగునా ఎండగడతాం.ప్రజల తరుపున నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు హెచ్చరించారు.

హైదరాబాద్‌లో విద్యుత్ అంబులెన్స్..

(మొదటి పేజీ తరువాయి)

పటిష్టపరిచేందుకు అన్ని డివిజన్లలో ప్రత్యేక వాహనాలను తీసుకువస్తున్నామని తెలిపారు.. ఇవి 24 గంటల పాటు సేవలందిస్తాయని చెప్పారు. విద్యుత్ సరఫరాలోఅంతరాయం ఏర్పడితే వినియోగదారులు 1912 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేస్తే వెంటనే అత్యవసర సేవల సిబ్బంది అందుబాటులోకి వస్తారని తెలిపారు.ప్రస్తుతం హైదరాబాద్ మహానగరంలో 57 సబ్ డివిజన్లు ఉన్నాయి. ప్రదా డివిజన్ కు ఒక వాహనాన్ని కేటాయిస్తున్నాం. రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా సేవలను విస్తరిస్తున్నాం. ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే తక్షణమే సిబ్బంది అవసరమైనా యంత్ర పరికరాలతో పూర్తిస్థాయిలో స్వల్ప వ్యవధిలోనే పునరుద్ధరిస్తారు. ప్రతీ వాహనంలో ఒక అసిస్టెంట్ ఇంజనీర్, ముగ్గురు లైన్స్ సిబ్బంది అవసరమైన మెటీరియల్ తో 24 గంటల పాటు సిద్ధంగా ఉంటారు.ప్రతీ వాహనంలో థర్మో విజన్ కెమెరాలు, పవర్ రంపం మిషన్, నిచ్చెనలు, ఇన్సులేటర్లు, కండక్టర్లు, కేబుల్స్ అవసరమైన అన్ని భద్రతా పరికరాలు.. సాధనాలతో ఈ వాహనం సిద్ధంగా ఉంటుంది.

డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- నవంబర్ 15న డిఎంజెయు ఆవిర్భావ సభ, జెండా ఆవిష్కరణ
- రాష్ట్ర కమిటీ సమావేశంలో వెల్లడి

తొలి అక్షరం/తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), అక్టోబర్ 21: డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ (డిఎంజెయు) రాష్ట్ర కమిటీ సమావేశం సికింద్రాబాద్‌లో సోమవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎంజెయు వ్యవస్థాపకులు ఎంపెల్లి ముతేష్, రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్ర ప్రసాద్,జాతీయ నాయకులు చందా శ్రీనివాస్ లు మాట్లాడుతూ డిజిటల్ మీడియా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం గత నెల సెప్టెంబర్ 20 న డిఎంజెయు ఆవిర్భావించిందని, నవంబర్ 15 న మహబూబాబాద్ లో ఆవిర్భావ సభ, జెండా ఆవిష్కరణ కార్యక్రమం ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతీ డిజిటల్ మీడియాలో పని చేస్తున్న వారిని జర్నలిస్ట్ గా గుర్తించి అక్రీడిటేషన్ కార్డు ఇవ్వాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో డిఎంజెయును రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బలోపేతం చేసి డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కార సాధనలో ముందుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యుగేందర్, కర్ణ కుమార్, కే చెన్నయ్య, కోరే శ్రీనివాస్, ప్రవీణ్, సునీల్ చంద్ర, సంపత్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం డాం డాం అంటూ... మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా

- రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం
- రెండు లక్షల రుణమాఫీ వెంటనే విడుదల చేయాలి
- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పిలుపు మేరకు ధర్నా

తొలి అక్షరం/నర్సింహులపేట, అక్టోబర్ 21: మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మైదాం దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. డోర్నకల్ ఎమ్మెల్యే మాజీ రెడ్యా నాయక్ పిలుపుమేరకు సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించి తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ సంజీవ. రైతు వేదికలో వినయ్ కుమార్ కు వినతి పత్రం అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ నెలలుగా రైతు భరోసా పై ఆశలు పెట్టుకున్న రైతాంగానికి రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ మొండి చేయి చూపింది అని ఆరుగాలం కష్టపడుతున్న రైతన్నకు నేటికీ రైతు భరోసా ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గం.రైతు భరోసా విధి విధానాలతో రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా ఎత్తగొట్టే కుట్రలు చేస్తుంది కాంగ్రెస్ సర్కార్ అని విమర్శించారు. వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులను జమ చేయాలని డిమాండ్ చేశారు.రైతు పెట్టుబడి సాయం కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురుచూసిన రైతుల నెత్తిన కాంగ్రెస్ సర్కార్ పిడుగు వేశారు అని వానాకాలం పంట సీజన్ పూర్తయ్యాక రైతు భరోసా ఇవ్వడం లేదని తేల్చి చెప్పి రైతన్నల కడుపు కొట్టారు అని ఈ సందర్భంగా రైతన్నలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా నిధులను రైతు ఖాతాల్లో జమ చేయాలని లేదంటే బీఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండి రమేష్. మండల ప్రధాన కార్యదర్శి కుంభం సుధీర్ రెడ్డి. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వీరన్న. బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్తి రెడ్డి. రవీందర్ రెడ్డి. రవి నాయక్. వెంకటేశ్వర్లు. మండల యూత్ అధ్యక్షులు నరేష్. నరసింహారెడ్డి. మండల యూత్ ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీశైలం. గ్రామ పార్టీ అధ్యక్షులు కొండపత్తిని జగదీశ్వర్. పటేల్ రామన్న గౌడ్. వీరస్వామి. రవీందర్ రెడ్డి.మండల నాయకులు మాజీ , సొసైటీ చైర్మన్, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అనుబంధ సంఘాలు యువత రైతులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం డోర్నకల్ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో కొరివి. దంతాలపల్లి. సిరోల్. మరిపెడ. నరసింహుల పేట. రైతు భరోసా ఎగవేతపై ధర్నా చేసిన బిఆర్ఎస్ నాయకులు.

మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 21: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ ఎం. మహేందర్ రెడ్డి చే పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వన ప్రేమికుడు జాతీయ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య బహుగుణ మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై ఎం. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని స్మరించుకొని ఘన నివాళులర్పించారు. కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణకు సామాజిక సేవగా కొన్ని సంవత్సరంల నుండి తన వంతు ఓపికగా స్వయం కృషి పట్టుదలతో కొన్ని వేల మొక్కలు నాటడం సంరక్షణ చేసి చెట్లను పెంచడం మహా అద్భుతం. ఇతను సేవ దేశానికి ఆదర్శనీయమని కొనియాడి నల్లగొండ సమ్మయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బి. మోహన్ నాయక్ హోంగార్డ్ ఎన్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ సభ

తొలి అక్షరం/మహబూబాబాద్,అక్టోబర్ 21: మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 8:00 నుండి మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో పరేడ్ కమాండర్ అనిల్ గారి ఆధ్వర్యం లో స్మృతి పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్ పి సుధీర్ రాంనాథ్ కేకన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన 214 మంది పోలీస్ అధికారులు ఉగ్రవాదులు, తీవ్రవాదులతో పోరాడి దేశ రక్షణ కోసం అమరులయ్యారని, ఈ పోలీస్ అమర వీరుల త్యాగాలను మనమందరం అనుక్షణం సంస్మరించుకుంటూ దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆకాంక్షించారు. ఈనెల 21 నుండి వారం రోజులపాటు పోలీస్ అమరావరులను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నం అని ఎస్పీ తెలిపారు.అనంతరం అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య దేశ వ్యాప్తంగా అమరులైన పోలీస్ అధికారుల పేర్లు చదివి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణాలు వదిలిన పోలీసు అమరవీరులకు ఎం చేసిన రుణం తిచుకోలేమనరు.పోలీసులు ప్రజలకు చేసే సేవలను కొనియాడారు.లడఖ్ లోని అక్సాయ్చిన వద్ద సముద్ర మట్టానికి 16-18 వేల అడుగుల ఎత్తులో ఉన్న భూభాగం హాట్‌స్ప్రింగ్స్ ప్రాంతం, 1959 అక్టోబర్ 21వ తేదిన లడఖ్ సరిహద్దు ప్రాంతంలో కాపలా కాస్తున్న 10మంది సి.ఆర్.పి. జవానులు తమకంటే ఎక్కువ సంఖ్యాబలమూ, ఆయుధ బలమూ ఉన్న చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి అమరులయ్యారు. పూరన్సంగ్, శర్వఙ్ఫ్, హంగ్ జిత్ సుబా, ఇమాన్ సింగ్, ధరం సింగ్, శినాథ్ ప్రసాద్, శ్చేరింగ్ నోర్బు నోర్బులామా, బేగ్రాజ్, మఖన్లాల్లు తమ కర్తవ్యపాలనలో ఆనాడు అమరులయిన జవానులు.తమ శక్తినిమించిన పోరాటంలో ప్రాణాలు వదిలిన ఈ పది మంది పోలీసులు వీరోచిత కృత్యం దేశ ప్రజలలో విషాదంతో పాటు ఆరాధనాభావాన్ని కూడా కలిగించింది. దేశ గౌరవ రక్షణలో ప్రాణాలర్పించిన పోలీసులు తమతోటి జవాన్ల కార్యసాధనకు ప్రేరణలౌతారు. వీరు దేశ ఔనత్యాన్ని, వైభవాన్ని, ఆత్మ గౌరవాన్ని నిలబెట్టగలుగుతారు.1960 జనవరిలో జరిగిన రాష్ట్రాల పోలీసు ఇన్స్పెక్టర్ జనరళ్ల సమావేశంలో ప్రతి అక్టోబర్ 21ని పోలీసు అమర వీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) గా పాటించాలని నిర్ణయించారు. నాటి నుండి అక్టోబర్ 21వ తేదిని పోలీసు సంస్మరణదినం (ఫ్లాగ్ డే) గా జరుపుకుంటున్నాం అన్నారు.మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఇటీవల వచ్చిన వరదలలొ ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలను రక్షించారాని కొనియాడారు.అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికారులు, పోలీస్ అధికారులు అమర వీరుల స్తూపం వద్ద పుష్ప గుచ్చం ఉంచి నివాళులు అర్పించారు.

మూగ జీవాలకు భరోసా 1962

- క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు..
- నేరుగా పాడి రైతుల ఇంటి వద్దకే చికిత్స..
- రమేష్ కస్తూరి (పశు వైద్య అధికారి)

తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 21: నర్సంపేటనియోజకవర్గంలోని నల్లబెల్లి మండలం నందిగామ గ్రామంలో పశు వైద్య అంబులెన్స్ ద్వారా మూగజీవాలకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా పశు వైద్య అధికారి మాట్లాడుతూ...మానవ మనుగడ అత్యవసర ప్రమాదాలను నయం చేయడానికి ఉన్న అంబులెన్స్ సేవల మాదిరిగానే,మూగ జీవాల ఆపదను ఆదుకునే పశు సంచార వాహన వైద్యసేవలు ఉంటాయని తెలియజేశారు.అదేవిధంగా గ్రామీణ ప్రాంత పాడి రైతుల పాలిట ఆపద్బాంధవులుగా నిలుస్తున్న 1962 సేవలకు అభినందనలు రైతన్నలు తెలియజేస్తున్నారని వివరించారు అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన 1962 సేవలను నర్సంపేట,నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన సంజీవ్ అనే రైతుకు ఉన్న గేదె కు మాయ వేయక పోవడంతో రైతు 1962 వైద్య సేవలకోసం ఫోన్ చేయగా పశువుల వైద్యులు రమేష్ కస్తూరి,పారవేట్ రాజు, హెల్పేర్ శ్రీనివాస్, కెప్టెన్ కిరన్ లు ఘటన స్థలానికి చేరుకొని అయొక్క గేదె కు చికిత్స అందించడంతో పాడి రైతులు1962 అందిస్తున్న సేవలను ప్రశంసించారు.ఉత్తమ సేవలను అందించినందుకు 1962 ఈ ఎం ఈ రాజుకుమార్ వారిని అభినందించారు.

రెజ్లింగ్ 80 కేజీ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన మాంటిసోరి(ది మాస్టర్ మైండ్స్) విద్యార్థి బోయిని అశ్విత్

తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 21: నర్సంపేట నియోజక వర్గంలో ని స్థానిక పాఠశాల మాంటిసోరి(ది మాస్టర్ మైండ్) స్థానిక పాఠశాలలో నీ విద్యార్థులు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో రెజ్లింగ్ (ఎస్.జి.ఎఫ్.ఐ) అండర్ 17 బాలుర పోటీలో మాంటిసోరి(ది మాస్టర్ మైండ్స్) విద్యార్థి బోయిని అశ్విత్ 80 కే.జీ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన అధ్యాపకులు పరమేశ్వర్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ..అకుంఠిత దీక్ష పట్టుదల ఉన్నటు వంటి విద్యార్థులు విజయాలను చక్కగా చే జెక్కించుకుంటారు.అలాంటి విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటారు అని అలా పట్టుదల మరియు దీక్ష ఉన్నటువంటి విద్యార్థి అశ్విత్ అని తెలియజేయడం తో పాటు విద్యార్థి అశ్విత్ ని మరియు పి.ఈ.టి ఉపాధ్యాయుడు విజయేందర్ లను అభినందించారు అదేవిధంగా. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్ మాట్లాడుతూ...విద్యార్థులకు చదువు ఒక్కటే కాకుండా క్రీడా మరియు ఇతర సాంస్కృతిక వివిధ రంగాలలో ఉన్నతంగా మారాలని అలా మారిన ప్రతి విద్యార్థి ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదా యకులు అవుతారని తెలియజేశారు. అంతే కాకుండా విద్యార్థి అశ్విత్ మరియు పి.ఈ.టివిజేందర్.లనుఅభినందిస్తూ.. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటుని అందిస్తున్న ఉపాధ్యాయని ఉపాధ్యాయులకు,శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు,రమేష్, శామ్యూల్, సుధాకర్,సారంగం, ప్రవీణ్, సుస్మిత, శ్రీనివాస్.తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించడంతో పాటు విజయేందర్ పీఈటీకి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

మృతి చెందిన ఇద్దరు యువకులు

తొలి అక్షరం/మహబూబాబాద్, అక్టోబర్ 21: మహబూబాబాద్: ద్విచక్ర వాహనంపై నుంచి పడి ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి. జమండ్లపలి సమీపంలోని అటవీ శాఖ పార్కు ప్రాంతంలో సంఘటన. పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

నేషనల్ సైన్స్ సెమినార్‌లో జిల్లా ద్వితీయ బహుమతి సాధించిన బండారి సంజయ్ గణేష్

తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 21: పాఠశాల విద్యాశాఖ నిర్వహించిన నేషనల్ సైన్స్ సెమినార్ లో నర్సంపేట జెడ్.పి.హెచ్. ఎస్ (మోడల్) స్కూల్ విద్యార్థులు పాఠశాల తరపున పాల్గొనగా బండారి సంజయ్ గణేష్ జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి సాధించడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే పాఠశాల విద్యాశాఖ నిర్వహించిన ఈ సైన్స్ సెమినార్ లో జిల్లా నుండి పలుప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యొక్క లాభాలు నష్టాలు అనే అంశంపై నిర్వహించిన ఈ సెమినార్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలోనే రెండో బహుమతిగెలుపొందాడు.ఈయొక్క ప్రదర్శనలో ప్రాజెక్టు వివరణను తానే స్వయంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో వివరించడం జరిగింది.నిర్ణేతలుగా ఉన్నటువంటి కమిటీ సభ్యులు సంజయ్ గణేష్ యొక్క ప్రతిభాపాటవాలను మెచ్చుకొని జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి ఇవ్వడం జరిగింది.పాఠశాల ప్రిన్సిపాల్ శాంత కుమారి తమ పాఠశాలకి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి తీసుకొచ్చిన సంజయ్ గణేష్ ని అభినందించారు అలాగే ఈ యొక్క ప్రాజెక్టుకు విద్యార్థులకు పూర్తి సహకారాలు అందించిన సైన్సు ఉపాధ్యాయులు కుమారస్వామి నీ కూడా అభినందించడం జరిగింది.

నెక్కొండ మండలంలో ఘనంగా రుద్రాభిషేకాలు

తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 21: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రుద్రాభిషేకం ఘనంగా జరిగింది. రామలింగేశ్వర స్వామికి నమక, చమక, సహితంగా పంచ అమృతాలతో రుద్ర అభిషేకం చేశారు. ఆలయ అర్చకులు బి.వి.ఎన్.శాస్త్రి ఆధ్వర్యంలో సాగిన పూజాది కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధుల కుడికాల రఘువీరా-శ్రీలేఖ దంపతులు, శ్రీరామలింగేశ్వర సేవా సమితి సభ్యులు బొల్లం రాధిక పూర్ణచందర్, అర్చకులు అనుముల గోపాలకృష్ణమూర్తి శర్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఎసిఎస్ చైర్మన్ మారం రాము

తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 21: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోనీ వాసవి కళ్యాణ మండపంలో లింగగిరి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బుద్ధ గీత-సురేష్ కుమార్ ల కుమార్తె లక్ష్మీ శ్రావణి-ఉపేందర్ , నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై కాబోయే దంపతులిద్దరిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన. నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మరియు తాళ్లూరి నరసింహ స్వామి, దొడ్డ విజయ్ కుమార్, దొడ్డ నగేష్, డింగరి యమునా చారి, కొడిజేటి మూర్తి గడ్డం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి ఏబీవీపి

● ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాదారి సిద్దు.....

తొలి అక్షరం/తోరూర్ రూరల్, అక్టోబర్ 21: పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు తొర్రూరు డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఏబీవీపి ధర్నా చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధారి సిద్దు పాల్గొని మాట్లాడుతూ.. గత మూడేళ్లుగా విద్యార్థులకు స్కాలర్ షిప్ లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని,పేద , మధ్యతరగతి మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు కేవలం స్కాలర్ షిప్ మీదనే ఆధారపడి ఉన్నత విద్య అభ్యసిస్తున్నారని అలాంటి వారికి ఉన్నత విద్య ను దూరం చేసేలా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తంచేశారు.ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకపోవడం మూలంగా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది జూనియర్ ,డిగ్రీ, మరియు ఇంజనీరింగ్ కళాశాలలు మూత పడ్డాయని వాటిపై ఆధారపడ్డ వేలాదిమంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారు అని, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవిపి నాయకులు మహేష్,రవి, గణేష్, మనోజ్, కార్తీక్,సాయి, శ్రీకాంత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్వెల్స్‌లో కల్లెడ గ్రామస్థుల ఫిర్యాదు

● పూడ్చివేసిన కాలువను వెంటనే పునరుద్ధరించాలని ఇరిగేషన్ శాఖ కు కోరిన గ్రామస్తులు... ● సానుకూలంగా స్పందించిన జెడ్పి సీఓ రామిరెడ్డి ● గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు పట్టించుకోని అధికారులు.. ● మండల స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు ముడుపులు ముట్టాయని ఆరోపణ...

● వర్షాలకు నీటిమయం అవుతున్న ఎస్సీ,బీసీ కాలనీలు..

● రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో గ్రామస్థాయిలో అడ్డగోలు దందా..

తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 21: పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమంలో పర్వతగిరి రిజర్వాయర్ నుండి కల్లెడ ఊర చెరువుకు వెళ్ళే కల్లెడ ఉన్న కెనాల్ కాలువ సర్వే నెంబర్ 41,40,38, భూమిల నుండి కెనాలి పూడ్చి వేసి రియల్ ఎస్టేట్ చేసి ప్లాట్స్ అమ్ముకున్నారని గత నెల బారి వర్షాల వల్ల యస్సి, బిసీ కాలనీల ఇండ్లకు వరద నీరు చెరి తీవ్ర ఇబ్బందులు పడటం జరిగిందని ఫిర్యాదు పేర్కొన్నారు. అట్టి కెనాల్ కాలువను పునరుద్ధరణ చేయాలని కాలువను పూడ్చి ప్లాట్లు చేసిన వారి పై చట్ట పరంగా చర్యలు తీసుకొనివాలని గతంలో కూడా ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని మండల స్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారులకు వరకు ముడుపులు అందించిన విషయమై ఎంక్వయిరీ వేయాలని జెడ్పి సీహో రామిరెడ్డి కోరగా ఎంక్వయిరీ చేస్తామని తెలిపి ఇరిగేషన్ అధికారులను పిలిపించి మాట్లాడించారని ఇరిగేషన్ అధికారులు స్పందించి త్వరలోనే పనులు చేపడుతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల దగ్గర కెనాల్ కాల్వపై ప్లాట్లు కొన్న మధ్యతరగతి ప్రజలకు న్యాయం చేయాలని ప్లాట్లు కొన్న బాధితులకు ప్రస్తుత మార్కెట్ విలువను బట్టి డబ్బు చెల్లించాలని కల్లెడ కాంగ్రెస్ గ్రామపార్టి అధ్యక్షులు ముదురకోల రమేష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ వడ్లకొండ రమేష్, మేడగని యాకయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలను అమలు చేయాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్.....

తొలి అక్షరం/తోరూర్ రూరల్, అక్టోబర్ 21: రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలు 6 గ్యారంటలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జన్నపురెడ్డి సోమిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. పది సంవత్సరాలు నియంతల వ్యవహరించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చడానికి కాంగ్రెస్ ను గెలిపించడానికి సిపిఎం పార్టీ ఎంతో కృషి చేసిందని అలా అని హామీలను అమలు చేయకపోతే సహించే ప్రసక్తి లేదని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని అన్నారు. లేనియెడల రానున్న రోజుల్లో ప్రజలను ప్రజాస్వామిక వాదులను కలుపుకొని పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కమిటీ సభ్యులు గుద్దేటి సాయిమల్లు, మర్క సాంబయ్య, జమ్ముల శ్రీనివాస్, డొనక దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఛాంబర్ అఫ్ కామర్స్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

● 23న నామినేషన్ల స్వీకరణ, 28న ఎన్నికలు...

● ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్.....

తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో(సాంబ)అక్టోబర్ 21: తోరూర్ డివిజన్ కేంద్రం లో ఉన్న వ్యాపార, వాణిజ్య వర్గాల సంస్థ ఛాంబర్ అఫ్ కామర్స్ ఎన్నికల షెడ్యూల్ ను సోమవారం విడుదల చేశారు.ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్ వెల్లడించారు.ఈ నెల 28న జరుగనున్న ఎన్నికల 23వ పాలకవర్గం అని వివిధ పదవులకు పోటీలో పాల్గొనే వారు సంఘం కార్యాలయం లో 23వ తేదీ బుధవారం ఉదయం 10.గం ల నుండి సాయంత్రం 4.గం. ల వరకు అందజేయాలని,తదుపరి 6 గం. లకు వివరాలు తెలియజేయడం జరుగుతుందన్నారు.25 శుక్రవారం రోజున సాయంత్రం 4గం. వరకు ఉపసంహారణ, తదుపరి 6గం. లకు తుది జాబితా తెలుపుతామని,28 వ తేదీ సోమవారం రోజున ఉదయం 7గం. ల నుండి మధ్యాహ్నం 1గం. వరకు నిర్వహించిఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 3గం. ల కు జరుగుతుందని, తరువాత ఫలితాలు వెళ్ళడిస్తామమ న్నారు. ఇతర వివరాలు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.ఎన్నికల నిర్వహణ కమిటీ భాధ్యులుగా ఏ. మోహన్ రెడ్డి. ఎం. వెంకటేశ్వర రావు,వి నాగేశ్వర్ రావు,జి.నాగేశ్వర్ రావు, ప్రసాద్,డి. ఆర్. నర్సయ్య,బి. అనిల్. బి. శ్రీనివాస్,జి. నర్సయ్య,ఎం. ఉమా,ఎస్. సోమేశ్వర్,టి. శ్రీనివాస్, వి. అనిల్ కుమార్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎన్నికల నిర్వహణ కమిటీ భాధ్యులు పాల్గొన్నారు.

26న మాదిగల ధర్మ యుద్ధ మహసభను విజయవంతం చేయండి

● MSP రాష్ట్ర నేత బిర్రు మహేందర్ మాదిగ

తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 21: పర్వతగిరి మండల కేంద్రంలో MRPS-MSP అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని MSP జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా MSP రాష్ట్ర నేత బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొదటిసారి తానే వర్గీకరణ చేస్తానని అవసరమైతే గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ ను తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి రెండు నెలలు గడుస్తున్న చేయకపోగా కమిటీలు కమిషన్ల పేర్లతో కాలయాపన చేస్తూ మాదిగలను నమ్మించి మోసం చేయడం మరియు గ్రూప్-1 గ్రూప్-2 తో పాటు డిసెంబర్ నాటికి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ లేకుండానే వాటిని పూర్తిచేసే పనిలో ఉన్నారని మాదిగల ను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఖండిస్తూ మహాజన నేత మంద కృష్ణ మాదిగ గారి తెలంగాణలో ఉన్న ఉమ్మడి జిల్లాల్లో పర్యటనలో భాగంగా 26న ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ యుద్ధ మహసభను జిల్లా లోని ప్రతి ఒక్క మాదిగ విద్యార్థి మరియు నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్య క్రమంలో MRPS వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ జిల్లా ధర్మయ్య మాదిగ కాసర్ల రాములు మాదిగ జిల్లా అనిల్ మాదిగ హర్షం బాబు మాదిగ సీనపల్లి వెంకన్న మాదిగ చిర్రా ఎల్లయ్య మాదిగ జిల్లా కృష్ణ మాదిగ చల్ల రాజు మాదిగ హర్షం కుమార్ మాదిగ కొయ్యల రవికుమార్ మాదిగ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు బాయ్స్ హైస్కూల్ విద్యార్థినీ ఎంపిక

● పిఈటి కోట రాంబాబు,విద్యార్థినీ ఉదయశ్రీకి అభినందిన కొర్ర సారయ్య (ఎం.ఈ.ఓ) ప్రధానోపాధ్యాయులు

తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 21: నర్సంపేట నియోజకవర్గం లోని స్థానిక ప్రభుత్వ పాఠశాల జడ్పిహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థి హన్మకొండ జె.ఎస్.ఎస్ లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి జూనియర్ ఖో ఖో బాలికల ఎంపిక పోటీలలో జడ్పీఎస్ఎస్ బాయ్స్ నర్సంపేట పాఠశాలలో ఏడవ తరగతి చదువుచున్న ఎడ్ల ఉదయశ్రీ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు బాయ్స్ హై స్కూల్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,నర్సంపేట ఎం.ఈ.ఓ కొర్ర సారయ్య ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలు మహబూబ్ నగర్ జిల్లాలో ఈనెల 27 నుండి నుండి 30 వరకు జరుగుతాయని పాఠశాల పిడి కోట రాంబాబు తెలిపారు.రాష్ట్రస్థాయిఖో ఖో పోటీలకు ఎంపికైనా ఉదయశ్రీ,కి శిక్షణ ఇచ్చిన పిడి కోట రాంబాబుని ఎం.ఈ.ఓ కొర్ర సారయ్య అభినందించారు రాష్ట్రస్థాయికి వెళ్లడానికి అయ్యే ప్రయాణ ఖర్చులు నిమిత్తం రిటైర్డ్ తెలుగు పండిట్ టీచర్ మెడ తాటి కృష్ణారావ్ అందించారు. ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, రమేష్, రమేష్, ఉమామహేశ్వర్, రవికుమర్, అభిదతబసుమ్, గోపాల్రావు,బిక్షపతి,బుచ్చి రాములు,బాల శైలజ, వీరస్వామి అభినందించారు.

పోలీసుల అమరవీరుల దినోత్సవం...

● భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన పోలీసులు పలు సంఘాల నాయకులు.....

● ర్యాలీలో పాల్గొన్న సిఐ కె.జగదీష్.....

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)అక్టోబర్ 21: తొర్రూర్ డివిజన్ కేంద్రంలో అమరవీరుల దినోత్సవం సందర్భంగా తొర్రూర్ సి ఐ కె. జగదీశ్ ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు అనంతరం సిఐ జగదీష్ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల సేవలను కొనియాడుతూ వారి యొక్క త్యాగం వృధా కాలేదు అని వారి ఆశయాలకు అనుకూలంగా పనిచేయాలని మరొకసారి వారి ని స్మరించుకుంటూ నివాళు లర్పించారు. పట్టణం లోని ఆర్ , బి గెస్ట్ హౌస్ ముందర అమర వీరుల స్తూపం దగ్గర అమర వీరుల ను స్మరించుకుంటూ కొవ్వొత్తుతో నివాళులు అర్పించారు. ఈ యొక్క కార్యక్రమంలో సి ఐ జగదీశ్ తో పాటు ఎస్ ఐ జి.ఉపేందర్, రాంజీనాయక్ పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు మరియు జర్నలిస్టు మిత్రులు పలు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ఆమరుల త్యాగాలు మరువలేనివి..

● ఎస్సై చిర్ర రమేష్ బాబు..

● పోలీస్ అమరులను స్మరించుకుంటు కొవ్వొత్తుల శాంతి ర్యాలీ..

తొలిఅక్షరం/ నెల్లికుదురు అక్టోబరు21:విధి నిర్వహణలో హతు వులు భాషిన పోలీసు అమరవీరుల సేవలు మరువలేనివని ఎస్సై రమేష్ బాబుకొనియాడారు.సోమవారం మండల కేంద్రంలో పోలీస్ అమరవీరులకు స్మరించుకుంటూ కొవ్వొత్తుల శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల దినోత్సవంను పురస్కరించుకొని జరిగి కార్యక్రమంలో పాల్గొని ఆయనమాట్లాడుతూ,పోలీసులు విధి నిర్వహణలో కుటుంబాం కంటే విధినిర్వహణ,ముఖ్యమని భావించారని వారికివారి కుటుంబాలకు ఎంత సేవ చేసిన తక్కువే అన్నారు.వారి కుటుంబాలను ఆదుకోవడం మన కర్తవ్యంమని అన్నారు. అశువులు బాషిన పోలీస్ అమరవీరులకుఘనంగా,శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబర్ 21: నరసింహుల పేట మండల కేంద్రంలో పోలీసు సంస్మరణ దినోత్సవం అమరవీరుల దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో హై స్కూల్. మోడల్ స్కూల్. ప్రాథమిక పాఠశాల. తో పాటు వివిధ పాఠశాలల నుండి సుమారు 500 మంది విద్యార్థినీ విద్యార్థులతో స్లోగన్ లతో ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు చాక్లెట్లు విద్యార్థులకు అందించడం జరిగింది అనంతరం ఎస్సై మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబరు 21న జరుపుకుంటారు. భారత్–చైనా సరిహద్దుల్లోని అక్సయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటిబుగ్గ (హాట్ స్ప్రింగ్స్) అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా మన మధ్య నిలిచి ఉంది. దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినం గా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైంది. మిలటరీ ఎత్తుగడలకు చైనా సరిహద్దులోని భారత భూభాలైన లడఖ్, సియాచిన్ ప్రాంతాలు కీలకమైనవి. సరిహద్దు భద్రతాదళం, ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ సి ఆర్ పి ఎఫ్ బలగాలు నిర్వర్తించేవి. 1959 అక్టోబరు 21న డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియాచెన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడింది. ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారు. హాట్ స్ప్రింగ్స్ అంటే వేడి నీటిబుగ్గ అని అర్థం. కానీ భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్స్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్రస్థలంగా రూపు దిద్దుకుంది. ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి ఎంఈఓ రామ్మోహన్ రావు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నరసింహారెడ్డి. హెడ్ కానిస్టేబుల్ కృష్ణ. పోలీస్ సిబ్బంది రమేష్. విజయ్.తో పాటు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయండి

● మంత్రి దామోదర రాజనరసింహాతో టీయూడబ్ల్యూజే భేటీ

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ) అక్టోబర్ 21:గత ఐదేళ్ల నుండి రాష్ట్రంలో జర్నలిస్ట్ హెల్త్ స్కీం (JHS) సక్రమంగా అమలుకాక పోవడంతో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అది అమలయ్యేలా పగడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహాను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. సోమవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం బంజారా హిల్స్ లోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో, మంత్రి దామోదర రాజనర్సింహాను, రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్.వి.కర్ణన్ ను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు EJHS పథకాన్ని ప్రవేశపెట్టి, హెల్త్ కార్డులు జారీ చేయగా, ఆ పథకం 2019వరకు సక్రమంగా పనిచేసిందని విరాహత్ అలీ తెలిపారు. కారణాలు ఏమిటో తెలియదు కానీ గత ఐదేళ్లుగా వైద్యం కోసం జర్నలిస్టులు కార్పొరేట్ ఆసుపత్రులకెళ్తే హెల్త్ కార్డులను తిరస్కరిస్తున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఐదేళ్ల కాలంలో వివిధ ప్రమాదాలు, కరోనా కాటు, ఆయా వ్యాధులకు గురై రాష్ట్రంలో దాదాపు 300మంది జర్నలిస్టులు అకాలమరణానికి గురైనట్లు ఆయన తెలిపారు. పథకం అమలుకాక పోవడంతో పలువురు జర్నలిస్టులు అప్పులు చేసి చికిత్స పొందుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతా కల్పించాలని మంత్రి దామోదర రాజానరసింహాను కోరారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, HUJ అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.

త్వరలో ఉన్నత స్తాయి సమావేశం:మంత్రి దామోదర రాజనరసింహా

ఆరోగ్య పథకం విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలుచేసే విషయంలో త్వరలో శాఖా పరంగా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి చర్చిస్తామని టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర హామీ ఇచ్చారు. ఈ పథకాన్ని ట్రస్ట్ ద్వారనైనా, థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారనైనా నిర్వహించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అధికారులతో సమావేశమై, తదుపరి జర్నలిస్టు, ఉద్యోగ సంఘాల బాధ్యులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

తొలి అక్షరం/ నెక్కొండ, అక్టోబర్ 21: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణలో బీజేపీ ని బలోపేతం చేయడంమే లక్ష్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని అగ్రస్థానంలో నిలబెట్టాలని,చరిత్ర సృష్టించిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం. కోట్లకి పైగా ప్రజలు పార్టీ సభ్యత్వం పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కుసుమ సతీష్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ , జిల్లా ప్రధాన కార్యదర్శి భాగం హరిశంకర్ కాంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు నెక్కొండ మండల, అధ్యక్షులు నాయిని అశోక్ ఆధ్వర్యంలో పత్తిపాక తండాలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా తెలంగాణలో బీజేపీని బలోపేతం చేసే లక్ష్యంతో ఎస్టి మోర్చా ఆధ్వర్యంలో సాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కుసుమ సతీష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి ప్రధాన సేవకుడు. దేశంలోని నూట నలభై కోట్ల ప్రజలకు నేతృత్వం వహిస్తున్నారని, విధి నిర్వహణ కోసం పగలనక రాత్రనక ప్రధాని పని చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మనందరికీ ఆదర్శం. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు. దేశ హితం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని కొనియాడారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీనీ%ొ% ఇప్పుడు అధికారం లో ఉన్న పార్టీనీ చూస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధినీ కుంటుపడేలా చేస్తున్నారని, 2047 వరకు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా చేయాలని లక్ష్యంతో ప్రధాని మోడీ పని చేస్తున్నారన్నారని బిజెపి వరంగల్ జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కుసుమ సతీష్ అన్నారు. ఎందుకోసం తెలంగాణ కావాలని కోరుకున్నమో అది నెరవేరాలి అంటే బీజేపీ స్థానిక ఎన్నికలల్లో విజయం సాధించడం అవసరమనన్నారు. ప్రధాన మంత్రి నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. స్కాంగ్రేస్ ప్రభుత్వం పట్ల నిరాశతో ఉన్నందున ఉత్సహంగా బిజెపి పార్టీ సభ్యులు అవుతున్నారని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లో సభ్యత్వ నమోదు లక్ష్యాలు వివరించి, పార్టీ శ్రేణులు ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్గనిర్దేశం చేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సభ్యత్వ నమోదు ప్రక్రియ ఎంతో దోహదపడుతోందని అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వెళ్లి అన్ని వర్గాల నుంచి సభ్యత్వాలు స్వీకరించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ బూత్ లలో సభ్యత్వ నమోదు లక్ష్యాలను వివరించి, పార్టీ శ్రేణులు పెద్ద మొత్తంలో సభ్యత్వ నమోదు చేపట్టాలని అధిష్ఠానం నిర్ణయం తీసుకుందని మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, నెక్కొండ మండల అధ్యక్షులునాయిని అశోక్ సీనియర్ నాయకులు దామచర్ల రామారావు, లావుడియా శ్రీనివాస్, లావుడియా లక్పతి, గూగులోత్ నరేష్,రాంపల్లి రాజగోపాల్, మరియు బిజెపి కార్యకర్తలు లావుడియా శివరాం లావుడియా సాయిరాం వీరస్వామి లావుడియా భద్రమ్మ లక్ష్మణ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేత రేఖ ముత్తయ్య చిత్రపటానికి నివాళులర్పించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

తొలిఅక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 21: మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేఖ ముత్తయ్య ఇటీవల అనారోగ్య కారణంతో మరణించగా సోమవారం వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వారితోపాటు పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ రామ సహాయం నరేష్ రెడ్డి అలాగే వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ కాంగ్రెస్ మండల్ నాయకులు పోట్ల కిరణ్ మేకల సైదులు మట్ట వెంకటేశ్వరరావు చిప్పరపల్లి రమేష్ కేస కొమరయ్య కేస యాదగిరి లూనావత్ పాండు మాజీ సర్పంచ్ బానోతు వెంకన్న తురక వేణు వెంకట్, కుటుంబ సభ్యులు కాంగ్రెస్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో వసతులపై అకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ

తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబర్ 21: మండలంలోని కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్. శ్రీజ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా డైలీ వారి ఓపి రికార్డులను, సిబ్బంది సమయ పాలనను, పరిశీలించారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో మాట్లాడి ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం వైద్య విధాన పరిషత్ లోని డాక్టర్లు యొక్క సమయపాలన గురించి ఆగ్రహం వ్యక్తం చేశారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది డాక్టర్ కి మరియు సిబ్బందికి మధ్య ఉన్న మనస్పార్థాలని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే పరిష్కారం చూపుతానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ఆస్పత్రి ఆవరణంలోని పరిసరాల శుభ్రత శానిటేషన్ బాగుండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

ఎయిడ్స్ మామ్మరిని తరిమికొట్టాలి

● కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు

తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 21: మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల నందు తెలంగాణా రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ వారు కళాశాలలో కళాజాత ఏర్పాటు చేసినారు, కాలేజి ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వారు ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు ఆధ్యర్యంలో పోలూరి రాము జానపద కళాబృందం వారిని రప్పించి కళాజాత ఏర్పరచినారు. ఈ బృందం వారు ఎయిడ్స్ మహమ్మారి గురించి తీసుకో వలసిన జాగ్రత్తలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు గారు కళాజాత బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ పి.నారాయణ రావు అధ్యాపకులు చంద్ర మౌళి , నరసింహారావు , శ్రీధరకుమార్ , యు . శ్రీనివాసరావు , ఉపేంద్ర చారిలు, అధ్యాప కేతర సిబ్బంది ఉపేందర్, అబ్రహాం, NSS వాలంటీర్లు పాల్గొన్నారు

పోలీసుల త్యాగాలు మరువలేనివి: కూస సుదర్శన్

తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 21: చెన్నారావుపేట పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది.ఇతర ఉద్యోగుల లాగా కొన్ని గంటలకు పరిమితమైంది కాదు.ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే, పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం ప్రతి ఒక్కరు ఏ ఆపదలో నైనా ఆశ్రయించేది ఒక్క పోలీసులనే, ప్రభుత్వం ప్రజల మధ్య గుర్తుకు వచ్చేది పోలీసు అన్ని పరిస్థితులలో అన్ని వేళలలో పోలీసులే ముందు ఉంటారు. సంపన్నుడు మొదలు సామాన్యుని వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికి సాయం కోరేది పోలీసులనే దండెత్తి వచ్చే శత్రువులను దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి భద్రతకు భరోసా ఇచ్చేది సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు శాంతి భద్రతలను అదుపులో పెట్టడం నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు సైతం ప్రాణాలు అర్పిస్తున్నారు. సంఘ విద్రోహ శక్తులతో పోరాడి విధి నిర్వహణలో అమరులైన పోలీసు త్యాగాలను స్మరించుకుందాం...

జిపి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుగా "బొల్లం ఎల్లయ్య"

తొలిఅక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 21: నెల్లికుదురు మండలం రామన్న గూడెం గ్రామానికి చెందిన బొల్లం ఎల్లయ్యను గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులుగా బోల్లం ఎల్లయ్య ప్రకటించారు.తెలంగాణ గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య జిల్లా కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి ఆధ్వర్యంలో ప్రకతించారు.నూతనంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం ఎల్లయ్యమాట్లాడు గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యల పరిష్కారానికి నిత్యం పోరాటాలు నిర్వహించడంలో తనపాత్ర ముందంజలో ఉంటుందని నా ఎంపికకు సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి, అక్టోబర్21: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.తొర్రూర్ మండలం కంటాయిపాలెం గ్రామంకు చెందిన కొండ భారతమ్మ, తన భూమి సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించవలసిందిగా దరఖాస్తు చేశారు. ఇనుగుర్తి మండల కేంద్రంకు చెందిన,బోయిన శంకరయ్య తనకు పక్షవాతం వచ్చిందని సదరం సర్టిఫికెట్ ఇప్పించుటకు కోరియున్నారు. మహబూబాబాద్ పట్టణం కంకర బోర్డు, ఆహ్మదిబిన్ మహమ్మద్,నూతన పెన్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేశారు.నెల్లికుదురు మండలం,రావిరాల గ్రామం కు చెందిన, దొంగర శ్రీలత, తనకు బోధ కాలు ఉందని పెన్షన్ మంజూరికి దరఖాస్తు చేసుకున్నారు.ఇస్లావత్ తండాకు చెందిన, కిషన్, రుణమాఫీ పథకంలో తనకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేశారు.ఇలా రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, దివ్యాంగుల సంక్షేమ శాఖ, తదితర విభాగాలకు చెందిన (114)దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.దరఖాస్తులను సంబంధిత విభాగాల అధికారులకు పంపి పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించుటకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు,ఏడి ఎస్-ఎల్ఆర్ ఏ. నరసింహమూర్తి,డిసిఓ వెంకటేశ్వర్లు,బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి,డిప్యూటీ జడ్పీ సీఈవో నర్మద,డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి,డిఏఓ విజయనిర్మల,డీడీ గ్రౌండ్ వాటర్ సురేష్, ఈఈ ఆర్అండ్బి భీమ్లనాయక్,డిఇఓ రాజేశ్వర్,డివిఎచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్,ఏడి హార్టికల్చర్ జి.మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్,జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండానే మార్గం...

● సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజన్న పిలుపు..

తొలి అక్షరం/నెల్లికుదురు అక్టోబర్ 21:ప్రజా సమస్యలపరిష్కరానికి ఎర్రజెండానే మార్గమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న పిలుపు నిచ్చారు.సోమవారంమండల కేంద్రంలో సిపిఎం గ్రామ శాఖ మహాసభ తొట యాకన్న అధ్యక్షత నిర్వహించగా, ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజన్న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు వచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజల్ని మరొక్కసారి మోసం చేయడానికి కుట్రలు పండుతున్నాయనిఅన్నారు .రైతులకు రావలసిన రైతు బంధు పథకాన్ని పేరు మార్చిడి చేసి రైతు భరోసా పేరుతో రైతులకు డబ్బులు వేయడంలో వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానంలో వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు. మండల నాయకులు ఇసంపెల్లి సైదులు బాబు గౌడ్ నలమాస ఏకాంతం గణపురం ఎల్లయ్య నరసయ్య అరుణ్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .**సిపిఎం నెల్లికుదురుగ్రామ కార్యదర్శి గా "తొటయాకన్న"**నెల్లికుదురు మండల కేంద్రము నకు చెందిన తోట యాకన్నను సిపిఎం నెల్లికుదురు గ్రామ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనతోటయాకన్నమాట్లాడుతూ,నాఎన్నికకు సహరించి జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అధ్వాన్నంగా పిండిప్రోలు కళాశాల పరిసర ప్రాంతాలు

● చికెన్ షాప్ యజమానుల నిర్వాహకం

● పట్టించుకోని ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది

తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబర్ 21: తిరుమలాయపాలెం మండలం లోని పిండిప్రోలు గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాలలోని అక్రమాలకు గురి అవుతున్న ప్రభుత్వ ఆర్ అండ్ బి భూములు అక్రమంగా నిర్మించిన షాపులు ఎలాంటి అనుమతులు లేకుండా వాటర్ ట్యాంక్ నుంచి మంచినీటి సరఫరా తో చికెన్ షాప్ లో నుండి వచ్చే దుర్వాసన మరియు వేస్టేజ్ వాటర్ అంతా కళాశాల ముందర స్టోరేజై విద్యార్థులు అధ్యాపకులు నానా ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడినాయి ఎన్నిసార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించుకున్నా గాని పట్టించుకోవడం లేదు గ్రామపంచాయతీ సిబ్బంది కూడా దీని లెక్కచేయకుండా అలాగే చూస్తున్నారు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో మండల తహసిల్దార్ పీవీ రామకృష్ణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది తక్షణమే ఇక్కడ నుండి షాపులను తీసివేయాలని కళాశాల కు ఆనుకుని ఉన్న ఎలాంటి షాపులు ఉండకూడదని గతంలో కూడా పలుమార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించడం జరిగిందని దీనిపై తక్షణమే చర్య తీసుకొని ఉన్న షాపులను కళాశాల పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి షాపులను తక్షణమే తొలగించాలని కళాశాల యజమాన్యం జిల్లా పరిషత్ పాఠశాల యజమాన్యం మండల తహసిల్దార్ పివి రామకృష్ణ కి సోమవారం ప్రజా పాలన కార్యక్రమంలో దీనిపై ఫిర్యాదు చేశారు స్కూల్లో నుండి అక్రమంగా వాటర్ కనెక్షన్స్ కూడా ఇవ్వడం జరిగిందని చికెన్ షాపు యజమానికి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని అట్లాగే పక్కన షాపులు కూడా ఈ దుర్వాసనని అలాగే భరిస్తున్నాయని తక్షణమే తొలిగించాలని తహసిల్దార్ కి ప్రజా పాలన కార్యక్రమంలో విన్నవించడం జరిగింది ఈ కార్యక్రమంలో షేక్ పాష చామకూరి శరత్ ప్రశాంత్ పులుగుజ్జు జగదీష్ నరేష్ షేక్ మైబూబ్ తదితరులు పాల్గొన్నారు

మహబూబాబాద్ జిల్లాలో అపన్న హస్తానందిస్తున్న కిసాన్ పరివార్

● దీనుల బాంధవులుగా నిలుస్తున్న భూపాల్ నాయక్ సైన్యం ● సిరి సంపదలు,సకల సౌకర్యాలు వదిలి పల్లెబాట పట్టిన డాక్టర్ వివేక్, భూపాల్ నాయక్ ● నిరుపేదల కన్నీటిని తుడిచే హస్తమవుతున్న మహానుబావులు ● నిరుపేదలే కుటుంబ సభ్యులు, అభాగ్యులే బందువులుగా ముందుకు సాగుతున్న కిసాన్ పరివార్ బృందం ● చిన్నగూడూరు మండల కేంద్రంలోని షేక్ అబ్బాస్ కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం

తొలి అక్షరం/చిన్న గూడూర్ అక్టోబర్ 21: జిల్లా వ్యాప్తంగా గత పది ఏళ్ళుగా నిరుపేదలు,అభాగ్యులకు అండగా నిలిస్తూ కిసాన్ పరివార్ సేవలందిస్తోంది. అయినవారే ఆదుకోలేని సమయంలోనూ అన్నీ తానై అభాగ్యులకు అండగానిలుస్తున్నారు.డోర్నకల్ నియోజకవర్గంలో కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు ననావత్ భూపాల్ నాయక్ ,ఆసంస్థ సీఈఓ డా.వివేక్ ప్రజలకు ఆపద్బాంధవులుగా నిలుస్తున్నారు.నాటి కరోనా సమయం నుండి నేటి వరదల వరకు బాదితులకు అండగా నిలుస్తున్నారు.ఎంతో మందికి ఆసుపత్రులలో మెరుగైన వైద్యాన్ని అందించి వాటి మనుస్సుల్లో కొలువై ఉన్నారు.తాజాగా మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ అబ్బాస్ మృత్యువాత పడిన విషయం తెలుసుకున్న కిసాన్ పరివార్ కోఆర్డినేటర్ లు ,సీఈఓ వివేక్ దృష్టికి తీసుకెళ్లారు.మృతునికి భార్య గతంలోనే అనారోగ్యంతో మృత్యువాత పడటంతో ,కూలిపనులు చేస్తూ ముగ్గురు కుమారులను పెంచి పోషిస్తున్నారు. తండ్రి మృతితో వారు అనాథలయ్యారు.చలించిన డా.వివేక్ వివరాలు తెలుసుకుని వెంటనే వారికి సహాయాన్ని అందించడానికి ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ నేపథ్యంలో సోమవారం వారి ఇంటికి వెళ్ళి అనాథలైన పిల్లలను ఓదార్చారు. అండగా ఉంటామని ఏకష్టం వచ్చిన కిసాన్ పరివార్ తలుపుతట్టండని సూచించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందించారు. కాగా కిసాన్ పరివార్ ఉదారత్వానికి ప్రజలు జేజేలు పలుకుతున్నారు. కిసాన్ పరివార్ జిల్లా కోఆర్డినేటర్ హరిబాబు, నరసింహుల పేట మండల కోఆర్డినేటర్ సిహెచ్ గణేష్ , చిన్న గూడూరు కోఆర్డినేటర్ శంకర్ నాయక్, మరిపెడ బంగ్లా కోఆర్డినేటర్ వెంకన్న, వెంకటేశ్వర్లు, శిరోల్ మండల్ కోఆర్డినేటర్ విష్ణు నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివ వర్మ, ఫార్మ్ టీం, వెంకటరమణ, యుగంధర్, మహేష్, పుల్లయ్య, వీరయ్య, కిసాన్ పరివార్ టీం, తదితరులు పాల్గొన్నారు.

మండలప్రజలకు నీటి కష్టం..

● సంపులో నుంచి వచ్చే సన్నటి ధార నీటి కోసం ఇబ్బందులు పడుతున్న జనం ● 6 రోజులుగా సరఫరా కాని మిషన్ భగీరథ నీరు

● పల్లె ప్రజలకు తప్పని పాట్లు

తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబర్ 21: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో గత ఆరు రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు మండల కేంద్రంలో ఎస్సి. బీసీ .హాస్టల్ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ మిషన్ భగీరథ నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,అధికారుల ముందస్తు పర్యవేక్షణ కొరవడి నీటి కోసం జనం నానా అగచాట్లు పడుతున్నారు. మంచినీరు లేక గుక్కెడు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.**ముందస్తు పర్యవేక్షణ కరువు,,,,** ఆ శాఖ అధికారులు ముందస్తు పర్యవేక్షణ లేక, జాగ్రత్తలు తీసుకోక పోవడంతోనే నీటి సమస్యలు తలెత్తుతున్నాయి. దర్శి నుంచి ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా పైపుల పర్యవేక్షణ, మరమ్మతులు చేసే వర్కర్లు పట్టించుకోవడం లేదు. దీనికి కారణం ఆ వర్కర్లకు సకాలంలో జీతాలు ఇవ్వకపోవడం, నెలల తరబడి జీతాలు పెండింగ్ ఉన్నాయి. దీంతో సమస్య ఏర్పడినా వారు పట్టిం చుకోవడం లేదు. ద్వారా జరిగే నీటి సరఫరాలో పనిచేసే సిబ్బం దికి ఏడాదిగా జీతాలు లేక పని చేయడం లేదు. మరో పక్క ఈ పథకం కాంట్రాక్ట్ పొందిన వారికీ ప్రభుత్వం నుంచి బిల్లులు సక్రమంగా రాకపోవటంతో కాంట్రాక్టు మధ్యలోనే మా నుకుంటున్నారు. దీంతో ఆరు నెలలకోసారి కాం ట్రాక్టర్లు మారుతున్నారు. దీంతో దర్శి, నీటి పథకాలు సక్రమంగా పని చేయడం లేదు. ఫలితంగా ప్రజలకు తాగునీటి సరఫరా జరగడం లేదు.పంచాయతీ అధి కారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగా మారింది. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించిమండల కేంద్రంలో మిషన్ భగీరథ నీళ్లు వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం జరగాలి అంటే అందరి సహకారం ఉండాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్

తొలి అక్షరం/మిర్యాలగూడ ప్రతినిధి, అక్టోబర్ 21:వేములపల్లి మండల కార్యాలయం నందు అధికారులతో కలసి ఇప్పటివరకు ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులకు వచ్చిన ఫిర్యాదులు ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం , రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు... గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయితీ కార్యదర్శి ల పాత్ర చాలా కీలకం అని అన్నారు.. వేములపల్లి మండలంలో ధాన్యం పండించే రైతులు అధికం కావున ధాన్యం కొనుగోలు విషయంలో , రైస్ మిల్లర్లకు తరలించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు అందరూ గ్రామాల్లో రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలి అని అన్నారు రైతులకు రవాణా విషయంలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రమాదాలు జరగకుండా రహదారులు అన్ని మరమ్మతు పనులు చేయాలి అని %=ఉదీ% మరియు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అధికారులు ఫిర్యాదులు తీసుకోడమే కాదు వాటి పరిష్కారం కూడా వేగంగా జరగాలి అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం జరగాలి అంటే ఈ ప్రజా పాలన విజయవంతంగా నిర్వహిస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కురుపయా,రావు ఎల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టల వెంకన్న, మైనార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

డిఎంహెచ్ఎపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో వినతి

తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 21: నియోజకవర్గంలోని నూతనంగా ప్రారంభించిన వైద్య కళాశాలలో నర్సుల నియామకంలో అవకతలపై వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవికి ప్రజావాణిలో జిల్లా వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని నర్సంపేటకు చెందిన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో వరంగల్ జిల్లా కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఇటీవల స్టాఫ్ నర్స్ ఉద్యోగ నియామకాలలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా నియామకాలు చేపట్టరన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టి నిరుద్యోగులకు న్యాయం చేయవలనీ కోరారు.

ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం

- పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

తొలి అక్షరం/మిర్యాలగూడ ప్రతినిధి, అక్టోబర్ 21: నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న R&B , సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ... జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -... పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో సైనికులు దేశానికి రక్షనగా నిలబడితే ఐతే పోలీస్ వారు దేశంలోని ప్రజలకు రక్షణగా నిలబడతారు ... పోలీస్ జీవితమంగా త్యాగాలతో నిండిపోయి ఉంటుంది..ప్రజలకోసం సమాజం కోసం తమ కుటుంబాలను వీడి నిత్యం పోరాడుతుంటారు ... అలాంటి పోలీస్ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించడం చాలా గర్వంగా ఉంది.. పోలీస్ సిబ్బందికి అలాగే అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారు.. అనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబాలకు కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నత అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,అక్టోబర్21:వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ దంపతులు సుబేధారి సిద్ధం రాజయ్య కాంప్లెక్స్ లో వెలుపుల రోహిత్, చీమ్ముల అజిత్ రెడ్డి,మోనిగాల అనిల్ రావు లు నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లేవర్స్ ఆఫ్ ఆంధ్ర రెస్టారెంట్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వేల్పుల మోహన్ రావు,ఎలుకొంటి నాగరాజు,సీనియర్ నాయకులు దీపక్ రెడ్డి,కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, భాస్కర్,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.